ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY 5
మహబూబ్‌నగర్ జిల్లా వార్తలు
బుధవారం 10 ఏప్రిల్ 2024
రంజాన్ వేళలు బుధవారం(ఇఫ్తార్-6:38)




అమరచింతలో నిర్వహించిన గిరకలాడుగు పోటీల్లో పాల్గొన్న ఎద్దులు


కొల్లాపూర్‌లోని రాంమందిరంలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న మంత్రి జూపల్లి


మహబూబ్‌నగర్‌లోని మినీ శిల్పారామంలో ఉగాది వేడుకల్లో భాగంగా పచ్చడి సేవిస్తున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మునిసిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్


కురుమూర్తి వేంకటేశ్వర స్వామి ఆలయంలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే జీఎంఆర్, చల్లా వంశీచంద్‌రెడ్డి


అలంపూర్‌లో దుక్కి దున్నుతున్న రైతు

సందడిగా ఉగాది

కోధ్రినామ ఉగాది వేడుకలను ఉమ్మడి జిల్లా ప్రజలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. షడ్రుచులతో పచ్చడి చేసుకుని తాగారు. పలుచోట్ల పశువులను కడిగి, అలంకరించారు. నారాయణపేట, జోగుళాంబ గద్వాల జిల్లాల్లో రైతులు దుక్కి దున్ని వ్యవసాయ పనులు ప్రారంభించారు. సాయంత్రం ఆలయాల్లో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులతో పాటు అధికారులు పాల్గొన్నారు. ఆదాయం, ఖర్చు, వ్యయం, పేరు బలాలను తెలుసుకున్నారు.

- ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్


జోగులాంబ గద్వాల జిల్లా అయిజలో ఉగాది పచ్చడితో యువతి


నారాయణపేట సాయి హనుమాన్ ఆలయంలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి


కల్వకుర్తిలో ఉగాది పచ్చడిని పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు


మహబూబ్‌నగర్‌లోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు చేసేందుకు వచ్చిన భక్తులు


అచ్చంపేట ఉమామహేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న నాగర్‌కర్నూల్ కలెక్టర్ ఉదయ్‌కుమార్


నారాయణపేట మండలం సింగారం గ్రామంలో దుక్కి దున్నుతున్న రైతు


అచ్చంపేటలో అలంకరించిన ఎద్దులు

రైతులకు మేలు జరగాలి

» మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్, ఏప్రిల్ 9: వ్యవసాయ సంవత్సరంగా పరిగణించే ఉగాది నవ వసంతంలో రైతులకు మేలు జరగాలని, ప్రజలందరి ఆశయాలు నెరవేరి సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. ఉగాది వేడుకల్లో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణంలోని రామమందిరం ఆలయంలో నిర్వహించిన పంచాంగ శ్రవణం కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక పూజలు చేసి, మాట్లాడారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షించారు. ఉగాది షడ్రుచుల పచ్చడిలా జీవితంలోని అనుభవాలను ఎదుర్కొని, ముందుకు వెళ్లాలన్నారు. రాష్ట్రంలోని రైతు కుటుంబాల్లో వసంతాలు తెచ్చి, పున్నమి వెలుగులు నింపడమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్ష్యమ అన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిలర్లు, మండల ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

భవితకు.. భరోసా ఏదీ?

» ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అందని ఉపకారవేతనాలు
» సహాయకులకు ఇవ్వని భత్యం
» ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మూడు వేల మంది ఎదురుచూపు


జడ్చర్ల మండలంలోని ఓ భవిత కేంద్రంలో విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్‌జేడీ విజయలక్ష్మి(ఫైల్)

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఏప్రిల్ 9: భవిత కేంద్రాల్లో చదువుకుంటున్న ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు స్టైపండ్ అందక పోవడంతో వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఉపకార వేతనాలు, పిల్లలను కేంద్రాలకు తీసుకెళ్లే సహాయకులకు భత్యం రెండేళ్లుగా పెండింగ్‌లో ఉంచడంతో ఆర్థిక స్తోమత లేని తల్లిదండ్రులు వారిని కేంద్రాలకు పంపించడం లేదు. దాంతో వారిలో ఎదుగుదల లోపిస్తోంది. వినికిడి, మెదడు ఎదుగుదలలో లోపం, కంటిచూపు సరిగా లేకపోవడం, బుద్ధి మాంద్యం, కాళ్లు, చేతులు పని చేయకపోవడం తదితర 21 రకాల రుగ్మతలతో ఇబ్బందులు పడుతున్న వారికి ఈ కేంద్రాలు సేవలు అందిస్తున్నాయి.

ఉమ్మడి జిల్లాలో 128 కేంద్రాలు

ఉమ్మడి పాలమూరు జిల్లాలో మొత్తం 128 భవిత కేంద్రాలు ఉన్నాయి. ఈ కేంద్రాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో కలిపి దాదాపు మూడు వేల మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఉన్నారు. ఆరు నుంచి 18 ఏళ్ల వయస్సు ఉన్న వారిని భవిత కేంద్రాల్లో చేర్చుకొని, తర్ఫీదు ఇస్తారు. పాఠశాలల తరహాలోనే ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఇవి పని చేస్తాయి. వీరికి పాఠ్యాంశాలతోపాటు లోపాల నివారణ కార్యక్రమాలు చేపడుతున్నారు. ముఖ్యంగా వారంలో ఓ రోజు విద్యార్థులకు ఫిజియోథెరపీ చేయిస్తారు.

సదరం శిబిరాల్లో ప్రాధాన్యం ఏదీ?

ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వారంలో ఒక రోజు సదరం శిబిరం నిర్వహించి, ధ్రువపత్రాలు అందజేస్తున్నారు. ఈ క్యాంపుల్లో విద్యార్థులకు స్లాట్లు దొరకడం లేదు. అధికారులు స్పందించి భవిత కేంద్రాల్లోని విద్యార్థుల కోసం నెలలో ఒక రోజు కేటాయించి స్లాట్లు మంజూరు చేస్తే ప్రయోజనం ఉంటుందని తల్లిదండ్రులు కోరుతున్నారు.

రెండేళ్ల నుంచి అంతంతే..

పిల్లలకు గతంలో మాదిరిగా రవాణా, సహాయకుల భత్యం, ఉపకార వేతనాలు అందడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు, పోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవిత కేంద్రాల్లో చదువుకునే చిన్నారులకు నెలకు రూ.500, తర్వాత వారిని కేంద్రాలకు తీసుకొచ్చి, తిరిగి ఇళ్లకు తీసుకెళ్లే సహాయకులకు భత్యం రూ.500(ఎస్కాట్ అలవెన్స్), బాలికలకు అదనంగా స్టైఫండ్ రూ.200, విజన్ పిల్లలకు రీడర్ అలవెన్స్ రూ.60 చొప్పున ప్రభుత్వం చెల్లించేది. రెండేళ్లుగా ఇవి పూర్తి స్థాయిలో అందడం లేదు. ఒక ఏడాదికి సుమారు రూ.90 లక్షల వరకు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై అధికారులు కూడా పూర్తి స్థాయిలో దృష్టి పెట్టడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. మొక్కుబడిగా క్యాంపులు నిర్వహిస్తున్నారు తప్ప.. సరైన వసతులు కల్పించడం లేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కొందరు ఆర్థిక స్తోమత లేని తల్లిదండ్రులు పిల్లలను కేంద్రాలకు పంపడం లేదు. దీంతో వారిలో మెరుగైన పురోగతి రాకపోగా, యథాస్థితికి చేరుతున్నారు. కేంద్రాల్లో పని చేసే ఐఆర్‌పీలు కూడా దృష్టి పెట్టడం లేదని తెలుస్తోంది. ఇకనైనా అధికారులు దృష్టి పెట్టి, పిల్లలకు రావాల్సి నిధులు వచ్చేలా చూడాలని, అన్ని వసతులు కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

రాష్ట్ర స్థాయి నుంచి రావాలి



ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నిధులు నేరుగా వారి అకౌంట్లలోనే జమ అవుతున్నాయి. బిల్లులు నిలిచిన మాట వాస్తవమే. రాష్ట్ర స్థాయిలోనే పెండింగ్‌లో ఉన్నాయి. బిల్లుల వివరాలను రాష్ట్ర అధికారులకు పంపించాం. మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి రూ.14 లక్షలు పెండిగ్‌లో ఉన్నాయి.

- బైకాని బాలుయాదవ్, భవిత కేంద్రం సీఎంవో, మహబూబ్‌నగర్

ప్రభుత్వానికి పంపించాం



ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు రావాల్సిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాకు ఏడాది బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. అవి తర్వలోనే వచ్చేలా చూస్తాం. వచ్చిన వెంటనే వారి ఖాతాల్లో జమ అవుతాయి. ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

- ఎ.రవీందర్, డీఈవో మహబూబ్‌నగర్

కాస్త తగ్గుముఖం

44 నుంచి 41 డిగ్రీలకు తగ్గిన ఎండలు


ఖిల్లాఘనపురం మండలం షాపూర్ తండాకు వెళ్లేదారి సమీపంలో ఎండకు చెట్టు కింద సేద తీరుతున్న గొర్రెలు

మహబూబ్‌నగర్/నారాయణపేట/నాగర్‌కర్నూల్ టౌన్/గద్వాల/వనపర్తి అర్బన్, ఏప్రిల్ 9: ఉమ్మడి పాలమూరు జిల్లాలో భానుడు కాస్త చల్లబడ్డాడు.. ఉష్ణోగ్రత 44 డిగ్రీల నుంచి 41 డిగ్రీలకు తగ్గింది. దాంతో వారం.. పది రోజుల నుంచి ఎండవేడిమి, ఉక్కపోత, వడగాలులతో ఉక్కిరిబిక్కిరైన ప్రజలకు సోమవారం సాయంత్రం నుంచి ఎండల నుంచి కాస్త ఉపశమనం లభించింది. చల్లటి గాలులు వీయడంతో వాతావరణంలో తేమశాతం పెరిగి, ఉక్కపోత కొంత తగ్గింది. ఇక మంగళవారం ఉదయం నుంచే కాస్త ఉష్ణోగ్రత తగ్గడం, వడగాలులు, ఉక్కపోత లేకపోవడంతో ఉగాది పండగను జనం ప్రశాంతంగా జరుపుకున్నారు. కానీ, ఇంకా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

గద్వాలలో 41.6 డిగ్రీలు

జోగుళాంబ గద్వాల జిల్లాలో మంగళవారం ఎండ తీవ్రత తగ్గి కాస్త ఉపశమనం కలిగింది. వడ్డేపల్లి, గద్వాల, ధరూర్ కేటీదొడ్డిలలో మాత్రం ఎండ తీవ్రత అదే విధంగా ఉన్నది. వడ్డేపల్లిలో 41.6, గద్వాలలో 41.4, కేటీదొడ్డి, అయిజలలో 41.3, ధరూరల్‌లో 41.1 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. ఇటిక్యాల, ఉండవెల్లిలో 40.8, రాజోలిలో 40.4, మల్దకల్‌లో 40.2, అలంపూర్‌లో 40.1, మానవపాడులో 40, గట్టులో 39.4 డీగ్రీలు నమోదు అయ్యింది.

- వనపర్తి జిల్లాలో 41.4 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. చిన్నంబావి మండల పరిధిలోని దగడపల్లిలో అత్యధికంగా 41.4 డిగ్రీలు, కొత్తకోటలో 41.3, పెబ్బేరులో 41.0, వనపర్తిలో 40.9, పాన్‌గల్‌లో 40.8, శ్రీరంగాపూర్‌లో 40.6, పెద్దమందడిలో 40.4, ఆత్మకూరు 40.3, అమరచింత 40.2, వీపనగండ్ల 40.1, మదనాపూర్ 40.0, గోపాల్‌పేట 39.9, ఘణపూర్ 39.8, రేవల్లి 39.6 డిగ్రీ అత్యధిక ఉష్ణోగ్రత నమోదయింది. అత్యల్పంగా 23.1 కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.
- నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లిలో 40.5, పెద్దకొత్తపల్లిలో 40.3, కోడేరులో 40.2, బిజినేపల్లిలో 40.2, నాగర్‌కర్నూల్‌లో 39.9, ఉప్పునుంతలలో 39.7, అచ్చంపేటలో 39.6, తెల్కపల్లిలో 39.5, కల్వకుర్తిలో 39.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.
- మహబూబ్‌నగర్ జిల్లాలోని రెండు మండలాలలో 40 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదుకాగా మిగతా అన్ని మండలాలలో 35-40 డిగ్రీల లోపే గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. సీసీకుంటలో అత్యధికంగా 40-9 డిగ్రీలు, గండీడ్ లో 40.6 డిగ్రీలు, మిడ్జిల్, అడ్డాకులలో 39.1, జడ్చర్లలో 39.0, మహబూబ్‌నగర్ పట్టణంలో 38.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.
- నారాయణపేట జిల్లాలో గరిష్ఠ ఉష్ణోగ్రత 38 డిగ్రీలు, కనిష్ఠంగా 26 డిగ్రీలు నమోదైంది. కోస్గి మండలంలో 38 డిగ్రీలు, కృష్ణ మండలంలో 37, మక్తల్‌లో 36, మాగనూర్ మండలంలో 37 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.


ధన్వాడ మండలం కొండూరుపల్లిలో పశువుల నీటి తొట్టిలో ఈత కొడుతున్న చిన్నారులు

15న పేటకు సీఎం రాక

» జనజాతర సభకు జనం తరలి రావాలి
» ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి



నారాయణపేట, ఏప్రిల్ 9: నారాయణపేట జిల్లా ప్రజల 20 ఏళ్ల కలను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 15న పేటలో నిర్వహించే జన జాతర సభకు హాజరు కానున్నారని కాంగ్రెస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి నారాయణపేటలోని సీవీఆర్ బంగ్లాలో ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, పార్టీ నారాయణపేట ఇన్‌చార్జి శివకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షిస్తూ నిత్యం ప్రజల మధ్య ఉంటున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి శివకుమార్‌రెడ్డి పట్టు విడవని విక్రమార్కుల్లా 69 జీవోను ముఖ్యమంత్రి దృష్టికి పదేపదే తీసుకెళ్లడంతో రెండు నెలల్లోనే రూ.2,945 కోట్లు మంజూరు చేశారన్నారు. దాంతో శాశ్వత సాగునీటి పరిష్కారానికి కృషి చేశారన్నారు. జన జాతర సభకు ప్రతీ కుటుంబం నుంచి జనం స్వచ్ఛందంగా తరలిరావాలన్నారు. గతంలో ఓట్లు దండుకొని ఉన్నతపదవులు చేపట్టిన వారు నారాయణపేటకు చేసింది శూన్యమన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటువేసి, పట్టం కట్టాలన్నారు. ఎమ్మెల్యే పర్ణికారెడ్డి మాట్లాడుతూ తన గెలుపు మాదిరిగానే వంశీచంద్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలని కార్యకర్తలను కోరారు.

వసూల్ రాజా

» మిల్లులకు ధాన్యం ఇప్పిస్తానని డబ్బులు వసూలు చేసిన ఓ రైస్ మిల్లు యజమాని
» ఒక్కో మిల్లర్ నుంచి రూ.50 వేల చొప్పున రూ.30 లక్షలు వరకు..
» ధాన్యం కేటాయించకపోవడంతో డబ్బులు తిరిగివ్వాలని బాధితుల డిమాండ్
» ఆ పైసలు అధికారులకు ఇచ్చానంటున్న మిల్లర్

గద్వాల న్యూటౌన్, ఏప్రిల్ 9: మీ మిల్లులకు ప్రభుత్వం నుంచి ధాన్యం ఇప్పిస్తానని, అయితే అందుకు అధికారులకు డబ్బులు ఇవ్వాలని జోగుళాంబ గద్వాల జిల్లా రైస్ మిల్లు అసోసియేషన్ సభ్యుడు, జిల్లా కేంద్రానికి చెందిన ఓ మిల్లు యజమాని ఇతర యజమానుల నుంచి రూ.30 లక్షలు వసూలు చేశాడు. గత ప్రభుత్వ హయాంలో వానాకాలం సీజన్‌లో ఆ డబ్బులు వసూలు చేయగా మిల్లులకు ధాన్యం మాత్రం కేటాయించ లేదు. దాంతో డబ్బులు ఇవ్వాలని బాధితులు అతన్ని అడుగగా, డబ్బులు అధికారులకు ఇచ్చానని సమాధానమిచ్చాడు. దాంతో అటు ధాన్యం రాక.. ఇటు డబ్బులు కోల్పోయి బాధితులు లబోదిబోమంటున్నారు.

10 మిల్లులకే ధాన్యం


జిల్లాలో 65 రైస్ మిల్లులు ఉండగా వడ్ల కొరత కారణంగా గత వానాకాలంలో కేవలం 10 మిల్లులకు మాత్రమే వడ్లు వచ్చాయి. అది కూడా 10 లారీలలో 10 ఏసీకే వరకే వచ్చాయి. వానాకాలం వడ్లకు మంచి డిమాండ్ ఉండటంతో తమకూ ధాన్యం కావాలని మిగతా మిల్లర్లు అధికారులను కోరినట్లు తెలిసింది. ఇదే అదునుగా భావించిన జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్‌లో ఉన్న ఓ మిల్లు యజమాని అధికారులకు డబ్బులు ఇస్తే మీ మిల్లులకూ వడ్లు వస్తాయని చెప్పాడు. ఇతర జిల్లాల నుంచి కూడా వడ్లు తెచ్చేలా ఏర్పాటు చేస్తానని నమ్మించాడు. ఒక్కో మిల్లు నుంచి రూ.50,000 నుంచి రూ.60,000 చొప్పున 50 మిల్లులకు గాను రూ.30 లక్షల దాకా వసూలు చేసినట్లు తెలుస్తోంది. వానాకాలం ముగిసి, యాసంగి సీజన్ వచ్చినా ధాన్యం రాకపోవడంతో తమ డబ్బులు తిరిగి ఇవ్వాలని మిల్లర్లు అతన్ని అడిగారు. దాంతో సదరు వ్యక్తి మీరు ఇచ్చిన డబ్బులు అధికారులకే ఇచ్చానని, అధికారులు మళ్లీ ఏదో ఒక సీజన్‌లో ధాన్యం కేటాయిస్తారని బుకాయిస్తున్నాడని తెలుస్తోంది. విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని కొందరు మిల్లర్లు వాదనకు దిగినట్లు సమాచారం. ఆ రూ.30 లక్షలు ఏ అధికారులకు ఇచ్చాడు? అసోసియేషన్‌లోని ఇతర సభ్యుల పాత్ర ఏమైనా ఉందా? అన్నది తేలాల్సి ఉంది. అయితే డబ్బులు వసూలు చేసిన రైస్ మిల్లరును 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా ఆ డబ్బులు అసోసియేషన్ కోసం వసూలు చేశామని చెప్పడం కొసమెరుపు. ఈ విషయమై తనకు తెలియదని, ఎవరైనా ఫిర్యాదు చేస్తే చర్చిస్తామని రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి చెప్పారు.

నా దృష్టికి రాలేదు

నేను సోమవారం ఇన్‌చార్జి అధికారిగా బాధ్యతలు చేపట్టాను. మిల్లర్ల నుంచి డబ్బులు వసూలు చేసిన విషయం నా దృష్టికి రాలేదు. డబ్బులు ఇచ్చిన వారు నా దృష్టికి తెస్తే విచారించి చర్యలు చేపడతా.

- విమల, పౌరసరఫరాల శాఖ ఇన్‌చార్జి అధికారి

SUMMER FAMILY ENTERTAINER నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30
శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం 70 - మల్కాజిగిరి 11.15,2.30,6.15,9.30

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.30,9.30
శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.15,2.30,6.00,9.30
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

శ్రీరాములు 70 - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
సూపర్ 70ఎంఎం - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీప్రేమ 70 - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
ఆరాధన 70ఎంఎం - ఆల్వాల్ 11.00,2.00,6.00,9.00
పుష్ప 70ఎంఎం - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
BR హైటెక్ ఎ/సి - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
SV సినీప్లెక్స్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

ADVENTUROUS BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

రాజధాని 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
సినీటౌన్ ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,9.15
ఇంద్ర పద్మావతి 70 - కాచిగూడ 9.15 pm
అంజలి 70 ఎ/సి - సికింద్రాబాద్
కుమార్ 70 ఎ/సి - కాచిగూడ

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



ఆర్ఫి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
జెమిని 70ఎంఎం - మంచిర్యాల

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట

SHIVA SAI FILMS 9030161717

విజయవంతమైన 2వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00


గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ
వైజయంతి 70ఎంఎం - నారాయణగూడ
గణేష్ 70ఎంఎం ఎ/సి - శంషాబాద్
ముకుంద్ 70ఎంఎం ఎ/సి - మేడ్చల్

A NEW AGE CRIME COMEDY నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

ఏ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరమ్ మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
గలేరియా - పంజాగుట్ట
ఐమ్యాక్స్ - హైటెక్‌సిటీ
ప్రెస్టీజ్ మాల్ - గచ్చిబౌలి
ఏ.ఎం.బి. - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంపెక్స్ మాల్ - అత్తాపూర్
రాఘవేంద్ర - మల్కాజిగిరి
జిమ్‌కో మాల్ - కూకట్‌పల్లి
ఏషియన్ సినీప్లెక్స్ - ఉప్పల్
సినీపోలిస్ - మియాపూర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మూవీమ్యాక్స్ - మౌలాలి
ఏషియన్ ఎం.ఎస్.ఎస్. - చందానగర్

GLOBAL CINEMAS RELEASE

సత్యం - అమీర్‌పేట్ 4.15pm
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.30
ఏషియన్ సినీప్లానెట్ - కొంపల్లి 4.30pm
ఫోరమ్ మాల్ - కూకట్‌పల్లి 2.05,10.05
ఏషియన్ ఎం.ఎస్.ఎస్. 10.45am
ఆర్.కె. - బంజారాహిల్స్ 5.35pm
ఏషియన్ సినీప్లెక్స్ - ఉప్పల్ 7.30pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.15pm
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మధూ - శాలిబండ 8.00pm
మూవీమ్యాక్స్ - మౌలాలి
డిజిటల్ మాల్ - ఉప్పల్ 5.00pm
ఏషియన్ సినీప్లెక్స్ - చందానగర్ 10.20pm

GLOBAL CINEMAS RELEASE

గంగారం ఫారెస్ట్‌లో చిరుతల గుబులు

- భయం గుప్పెట్లో గిరిజనులు
- వసురాం తండాలో ఆవుదూడను చంపిన చిరుత
- చీకట్లో ఒంటరిగా వెళ్లొద్దంటున్న అటవీశాఖ అధికారులు

బిజినేపల్లి, ఏప్రిల్ 9 : గంగారం ఫారెస్ట్‌లో మరోసారి చిరుత పులుల హల్‌చల్ చేసింది. అడవికి సమీపంగా ఉన్న గిరిజన గుండెల్లో గుబులు లేపింది. మండలంలోని వసురాం తండాకు చెందిన అంగోతు రాముడు నాయక్‌కు చెందిన ఆవు దూడను ఆదివారం చిరుతపులి చంపి తిని తల వదిలేసి వెళ్లిన ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. దీంతో అటవీ ప్రాంతానికి దగ్గరగా నివాసం ఉంటున్న గిరిజనులు భయంతో వణికిపోతున్నారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ చంటి, బీట్ ఆఫీసర్ మోహన్ తెలిపిన వివరాల మేరకు వసురాం తండాకు చెందిన అంగోత్ రాముడు నాయక్ రోజులాగే అడవికి సమీపంలో ఉన్న తన పొలంలోని పశువుల పాకలో ఆదివారం రాత్రి ఆవులను కట్టేసి, దూడ మెడకు మాత్రం తాడు కట్టి వదిలేసి ఇంటికి వచ్చాడు. సోమవారం ఉదయం పశువుల పాకలో దూడ కనిపించలేదు. చుట్టు పక్కల వెతకగా కొంతదూరంలో పూర్తిగా తినేసి తల, వెనుక కాళ్లు మిగిలిన చనిపోయిన దూడను గుర్తించి భయంతో తండాలోకి వచ్చి విషయాని ఫారెస్టు అధికారులకు తెలిపాడు. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న ఫారెస్టు అధి కారులు పంచనామా చేసి చిరుతపులి ఆవు దూడను చంపి తినేసినట్లు నిర్ధారించారు. అక్కడ ఉన్న అడుగుల ముద్రలు, ఆవుదూడను తిన్న విధానాన్ని బట్టి చిరుతపులి సంచారం ఉందని, అడవికి పక్కనే ఉన్న భీముడి తండా, మీట్యా తండా, వసురాం తండా, కీమ్యాతండా గిరిజనులు రాత్రిళ్లు ఒంటరిగా కాకుండా ఇద్దరు లేదా అంతకన్న ఎక్కువ మందితో గుంపుగా వెళ్లాలని సూచించారు. జన సంచారం లేని చీకటి సమయాల్లో తాగునీటి కోసం పొలాలకు చిరుత పులులు వస్తుంటాయని రాత్రి పూట పొలాలకు వెళ్లొద్దని హెచ్చరించారు.

పుల్లూరు చెక్‌పోస్టు వద్ద నగదు పట్టివేత

అలంపూర్ చౌరస్తా, ఏప్రిల్ 9 : జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలంలోని పుల్లూరు టోల్‌ప్లాజా సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద జరిపిన తనిఖీల్లో నగదు పట్టుకున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్‌నాయక్ తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని కడప పట్టణానికి చెందిన హెచ్.నరేష్ అనే వ్యక్తి హైదరాబాదులో బోయిన్‌పల్లి మార్కెట్‌లో పని చేస్తుంటాడు. వ్యక్తిగత పనుల నిమిత్తం సొంతూరికి వెళ్లి తిరిగి వస్తుండగా, పుల్లూరు చెక్‌పోస్టు వద్ద పోలీసులు తనిఖీ చేశారు. అతడి వద్ద ఎలాంటి రశీదులు లేని రూ.96 వేలు లభించాయి. నగదును బుధవారం గ్రీవెన్స్ సెల్‌కు అప్పగించనున్నట్లు పోలీసులు తెలిపారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

మల్దకల్, ఏప్రిల్ 9 : జోగుళాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో సోమవారం రాత్రి పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ సురేశ్‌గౌడ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఎరుకలి రంగస్వామి, ఎరుకలి వెంకటేశ్వర్లు అనే వ్యక్తులు మల్దకల్ గ్రామంలో ప్రజల నుంచి రేషన్ బియ్యాన్ని సేకరించారు. మొత్తం 15 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని బొలేరో వాహనంలో తీసుకెళ్తుండగా, మల్దకల్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు పట్టుకున్నారు. బియ్యంతో పాటు వాహనాన్ని స్వాధీనం చేసుకొని, నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

కేటీదొడ్డి/ మల్దకల్, ఏప్రిల్ 9 : అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు. జోగుళాంబ గద్వాల జిల్లా, నందిన్నె గ్రామానికి చెందిన ఆంజనేయులు, నర్సింహులు మంగళవారం కర్ణాటకలోని వడ్లందొడ్డి గ్రామం మీదుగా నందిన్నెకు ట్రాక్టర్లో ఇసుకను తరలిస్తుండగా పోలీసులు తనిఖీ చేశారు. వారి వద్ద అనుమతి పత్రాలు లేకపోవడంతో వాహనాలను స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తరలించారు. ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మల్దకల్ మండలంలోని గొర్లఖాన్ దొడ్డి గ్రామానికి చెందిన పాలెం ఈరన్న ట్రాక్టర్‌లో ఇసుకను తాటికుంట గ్రామానికి తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. అనుమతి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని, నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సురేశ్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ధన్వాడ, ఏప్రిల్ 9 : రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి చెందాడు. ఈ సంఘటన నారాయణపేట జిల్లా ధన్వాడలో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బైక్‌పై సపాయి బాలుతో పాటు మరో ఇద్దరు యువకులు ఊరడి తిరుమలేస్, దాసరి గణేష్ వస్తుండగా బీసీ కాలనీ వద్ద డీసీఎం ఢీ కొన్నది. ఈ ఘటనలో సపాయి బాలు తలకు గాయం కావడంతో ధన్వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అనంతరం మహబూబ్‌నగర్ తరలిస్తుండగా మార్గ మధ్య లో మృతి చెందడు. మరో ఇద్దరు యువకులకు గాయాలు కావడంతో చికిత్స నిమి త్తం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

జ్వరంతో బాలిక మృతి

మక్తల్, ఏప్రిల్ 9 : జ్వరంతో బాధపడుతున్న 11 నెలల బాలిక మృతి చెందిన సంఘటన మంగళవారం నారాయణపేట జిల్లా మక్తల్‌లో చోటు చేసుకుం ది. వివరాల్లోకి వెళ్తే.. గుర్లపల్లికి చెందిన మంజుల మూడేళ్ల కిందట చిన్నచింతకుంట మండలం ఉంద్యాలకు చెందిన నాగరాజుతో వివాహం జరిపించారు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రెండు రోజుల క్రితం మంజుల పుట్టింటికి 11 నెలల చిన్నపాప కీర్తికతో కలిసి వచ్చింది. మంగళవారం కీర్తికకు జ్వరం రావడంతో మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకరాగా, చికిత్స నిర్వహిస్తుండగానే బాలిక మృతి చెందింది.

వామ్మో చెత్త

- జనావాసాలకు సమీపంలో చెత్త డంపింగ్
- కంపు భరించలేక పోతున్నామంటున్న స్థానికులు
- అమరచింతలో ప్రధాన రహదారి పక్కనే డంప్
- పలుమార్లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కాలనీవాసులు
- డంపింగ్ యార్డు మార్చాలని ఆదేశించిన కలెక్టర్లు
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు

అమరచింత/పెబ్బేరు, ఏప్రిల్ 9: వనపర్తి జిల్లాలోని ఐదు మునిసిపాలిటీలలో ఇళ్ల నుంచి సేకరించిన చెత్త ఎక్కడపడితే అక్కడే వేస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ప్రాంతాలలో రోడ్డుకు సమీపంలో డంప్ చేసి తగులబెట్టడంతో అటుగా వెళ్లే వాహనదారులు, స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా అమరచింత మండల కేంద్రంలోని డంపింగ్ యార్డు గ్రామ సమీపంలో ప్రధాన రహదారి పక్కనే ఉండడంతో అక్కడ వేసిన చెత్తాచెదారం ప్రధాన రహదారిపై వచ్చి పడడంతో అటు వెళ్తున్న వాహనదారులు, పాదాచారులు ఇబ్బంది పడుతున్నారు. అలాగే ఆత్మకూరులో శ్రీరాంనగర్ రైల్వే స్టేషన్ వెళ్లేదారి సమీపంలో డంప్ చేయడం.. పక్కనే హిందూ స్మశాన వాటిక ఉండడంతో అక్కడికొచ్చే ప్రజలు డంపింగ్ యార్డు వల్ల ఇబ్బంది పడుతున్నారు. పెబ్బేరు మునిసిపాలిటీ పరిధిలో సేకరించిన చెత్తను వేయడానికి జూనియర్ కళాశాల వెళ్లేదారిలో ఉన్న శ్మశాన వాటిక సమీపంలోని డింపింగ్‌యార్డు ఏర్పాటు చేశారు. కానీ సంత జరిగే స్థలంలో చెత్త వేస్తున్నారు. అంతే కాకుండా నిత్యం ప్రజలు తిరిగే ప్రదేశం వివిధ కాలనీల సమీపంలో చెత్తను విసిరేస్తూ వాటికి నిప్పు పెట్టడంతో వచ్చే పొగ, వాసన భరించలేకపోతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెబ్బేరు మునిసిపాలిటీ పట్టణం నుంచి తీసుకువచ్చే చెత్తను ఎరువు తయారీ చేసేందుకు షెడ్డు నిర్మాణానికి కౌన్సిల్ తీర్మానం చేసి రూ. 58 లక్షల మంజూరు చేసినట్లు సమాచారం. ఈ నిధులతో సర్వే నెంబరు 72లో ప్రభుత్వ భూమిని ఎంపిక చేసి నిర్మాణం చేపట్టాల్సి ఉండగా మునిసిపాల్ అధికారి ఏకపక్ష నిర్ణయాలతో డంపింగ్ యార్డు నిర్మాణం జరగలేదనే ఆరోపణలు వస్తున్నాయి.


పెబ్బేరు సంత సమీపంలో చెత్తవేసి తగులబెడుతున్న మునిసిపల్ సిబ్బంది

కలెక్టర్ ఆదేశించినా..

వనపర్తి జిల్లా అమరచింత సమీపంలో ప్రధాన రహదారిపై ఉన్న డంపింగ్ యార్డుపై ప్రజలు పలుమార్లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్లు శ్వేతా మహంతి, ఆ తరువాత వచ్చిన యాస్మిన్ బాషా, ప్రస్తుత కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌లు డంపింగ్ యార్డును పరిశీలించి అక్కడి నుంచి డంపింగ్‌యార్డు మార్చాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అయినా అధికారులు ఏ మాత్రం పట్టించుకోలేదు. డంపింగ్ యార్డు పక్కనే చేనేత హ్యాండ్లూమ్ కంపెనీ, డంపింగ్ యార్డు ఎదురుగా 130 కేవీ సబ్ స్టేషన్‌లు ఉన్నాయి. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ప్రధాన రహదారిపై ఉన్న డంపింగ్ యార్డును తక్షణమే వేరే ప్రాంతానికి తరలించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.


అమరచింత డంపింగ్ యార్డులో చెత్తను తగులబెట్టడంతో దట్టంగా వస్తున్న పొగ

సబ్ స్టేషన్‌లో ఉద్యోగాలు చేయలేకపోతున్నాం



నాలుగు సంవత్సరాలుగా 132/33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో పని చేస్తున్నా.. ఎదురుగా ఉన్న డంపింగ్ యార్డు నుంచి వచ్చే దుర్వాసన భరించలేకపోతున్నాం. ఈ వాసనకు ఉద్యోగం మానేయాలనిపిస్తుంది. అధికారులు వెంటనే ప్రధాన రహదారిపై ఉన్న డంపింగ్ యార్డును మార్చాలి.

- విజయ్, విద్యుత్ సబ్ స్టేషన్ ఉద్యోగి, అమరచింత

త్వరలోనే డంపింగ్ యార్డును వేరే ప్రదేశానికి మారుస్తాం



ప్రధాన రహదారి పక్కనే ఉన్న డంపింగ్ యార్డును ఇతర ప్రదేశానికి మార్చాలని ఇది వరకే మునిసిపాలిటీ సమావేశంలో తీర్మానం చేశాము. అమరచింత మస్తీపూర్ గ్రామాల మధ్య డంపింగ్ యార్డుకు స్థలం కేటాయించాము. వెంటనే ఎమ్మెల్యే, ఉన్నతాధికారుల సహకారంతో డంపింగ్ యార్డును మార్చుతాము.

- మంగమ్మ, మునిసిపల్ చైర్‌పర్సన్, అమరింత

ఉపాధి కూలీలకు నీడేది!

- ఎండలోనే సేద తీరుతున్న కూలీలు - ప్రథమ చికిత్స కిట్లు, తాగు నీరు, నీడ కరువు


ఎండలోనే కూర్చోబెట్టి కూలీలతో మాట్లాడుతున్న అధికారులు (ఫైల్)

గండీడ్, ఏప్రిల్ 9: ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలకు కనీస వసతులు కరువయ్యాయి. మండల పరిధిలోని మొత్తం14,210 జాబ్‌కార్డులు ఉన్నాయి. కూలీల సంఖ్య 26,655 మందికిగాను 16,500 మంది కూలీలు పని చేస్తున్నారు దీనిలో ఆక్టివ్‌గా పని చేస్తున్నారు 9,500 మంది. మండల పరిధిలోని జక్లపల్లి, జానంపల్లి, పగిడ్యాల్, వెన్నాచేడ్ తదితర గ్రామాల్లో ఉపాధి కూలీలు పని చేస్తున్నారు. పని చేసే దగ్గర నీడ, తాగు నీరు లేక అవస్థ పడుతున్నారు. ప్రథమ చికిత్సకు సంబంధించిన కిట్ ఏవీ లేవని ఉపాధి కూలీలు వాపోతున్నారు.

సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలి



సమ్మర్ అలవెన్స్ అనే మాటనే మాకు తెలియదు. ఎండాకాలం పని చేసే సమయంలో తాగు నీరు లేక నోరు ఆరిపోతుంది. వెంటనే తాగు నీరు, అలసట తీరేందుకు నీడ సౌకర్యం కల్పించాలి. పని చేసే సమయంలో గాయాలైతే ప్రథమ చికిత్స కోసం కిట్లు అందుబాటుటో ఉంచాలి.

- బాలరాజు, ఉపాధి కూలీ

ఉన్నతాధికారులకు నివేస్తాం



నీరు, నీడ సౌకర్యాల కోసం పై అధికారులకు సమాచారం ఇచ్చాం. ప్రతీ గ్రామంలో ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచించాం. అలవెన్సులు వస్తే తప్పకుండా కూలీలకు అందిస్తాం.

- దేవన్న ఎంపీడీవో, దేవన్న

రైతు వేదిక నిర్వహణ నిధులు లేనట్లేనా

- సంవత్సరానికి పైగా విడుదల కాని బిల్లులు - ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఏఈవోలు



పాన్‌గల్ మండల కేంద్రంలో ఉన్న రైతు వేదిక

వనపర్తి రూరల్, ఏప్రిల్ 9: రైతులకు అధికారులు అందుబాటులో ఉండి సాగులో సలహాలు సూచనలు అందించేందుకు గత ప్రభుత్వం క్లస్టర్‌కు ఒకటి చొప్పున రైతు వేదిక భవనాలను నిర్మించింది. జిల్లాలో మొత్తం 71 రైతు వేదికలు నిర్మించారు. అయితే వీటి నిర్వహణకు మాత్రం సకాలంలో నిధులు విడుదల చేయడం లేదు. విద్యుత్ బిల్లులు, పారిశుధ్యం ఇతర నిర్వహణ ఖర్చులు భారంగా మారాయని అధికారులు వాపోతున్నారు. ఆన్‌లైన్ ద్వారా రైతులకు సలహాలు సూచనలు అందించేందుకు జిల్లాలో నాలుగు రైతువేదికలను ఎంపిక చేశారు. వీటి ద్వారా రాష్ట్రస్థాయిలోని అధికారులు శాస్త్రవేత్తలు రైతులకు సాగులో సూచనలు, సలహాలు అందజేస్తారు. ఒక రైతు వేదిక నిర్వాహన ఖర్చు కోసం నెలకు రూ.9వేలు కేటాయించాలని నిర్ణయించారు. ఈ మేరకు గతేడాది ఫిబ్రవరి వరకు నిధులు విడుదలయ్యాయి. మార్చి నుంచి నిలిచిపోవడంతో నిర్వహణ భారంగా మారిందని అధికారులు వాపోతున్నారు. జిల్లాలో రైతు వేదిక నిర్వహణ నిధులు రూ.80 లక్షలకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని అధికారుల ద్వారా తెలిసింది.

ఏడాది నిధులు రావాల్సి ఉంది

రైతు వేదిక నిర్వహన కోసం ప్రభుత్వం నేరుగా నిధులు విడుదల చేస్తుంది. వాటిని విద్యుత్, పారిశుధ్యం, తాగునీరు తదితర వాటికి వెచ్చించాలి. గత మార్చి నుంచి నిధులు రావాల్సి ఉంది. ఈ ఏడాది ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రవేశ పెట్టారు. విడుదలైన వెంటనే ఖాతాలో జమ చేస్తాం.

- శివారెడ్డి, జిల్లా అదనపు వ్యవసాయ అధికారి

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

గట్టు, ఏప్రిల్ 9 : కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో జోగు ళాంబ గద్వాల జిల్లా, గట్టు మండలం, సల్కాపురం గ్రామానికి చెందిన ఆంజనేయులు(22) అనే యువకుడు మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆంజనేయులు మంగళవారం ఉదయం కుటుంబసభ్యులతో కలిసి ఉగాది పండుగను జరుపుకున్నాడు. మధ్యాహ్నం అత్తగారి ఇంట్లో ఉన్న భార్యతో కలిసి పండుగ జరుపుకునేందుకు కర్ణాటక రాష్ట్రంలోని గుల్బార్గా జిల్లా, శాపూర్ గ్రామానికి బయలు దేరి వెళ్లాడు. శాపూర్ స్టేజీ సమీపంలో బస్సు దిగి, రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో అతడి అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో సల్కాపురంలో విషాదం నెలకొన్నది. ఉదయం వరకు తమతో సంతోషంగా గడిపిన వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

బత్తాయి తోట దహనం

మల్దకల్, ఏప్రిల్ 9 : జోగుళాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రానికి చెందిన ఈడిగ ఓబులేష్ బత్తాయి తోటకు సోమవారం రాత్రి గుర్తు తెలియని గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. మంగళవారం ఉదయం పొలానికి వెళ్లిన ఓబులేష్ కాలిబూడిదైన కాలిపోయిన బత్తాయి చెట్లను చూసి బోరున విలపించారు. తోటలోని 250 చెట్లు, పైపులు, ఇతర సామగ్రి పూర్తిగా కాలి బూడిదయ్యాయని బాధితుడు తెలిపారు. మొత్తం మూడు లక్షల రూపాయల ఆస్తినష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.

మద్యం పట్టివేత

నారాయణపేట రూరల్, ఏప్రిల్ 9: నారాయణపేట జిల్లా అప్పక్‌పల్లి దగ్గర టాస్క్‌ఫోర్స్ దాడుల్లో 36.05 లీటర్ల మద్యం మంగళవారం పట్టుబడింది. వివరాల్లోకి వెళ్తే.. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో భాగంగా పేట రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బొమ్మన్‌పాడ్ గ్రామానికి చెందిన బి.మహేష్ సింగ్ నారాయణపేట నుంచి బైక్‌పై అక్రమంగా తరలిస్తున్న 36.05 లీటర్ల మద్యాన్ని అప్పక్‌పల్లి దగ్గర టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకొని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. రూరల్ ఎస్ఐ కృష్ణదేవ్ విచారణ జరిపి వాటి విలువ రూ.15,862 ఉంటుందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

427 గ్రాముల వెండి పట్టివేత

నారాయణ పేట రూరల్, ఏప్రిల్ 9 : పేట జిల్లా ఎక్లాస్‌పూర్ చెక్‌పోస్టు వద్ద మంగళవారం 427 గ్రాముల వెండి పట్టుబడింది. ఎస్ఐ వెంకటేశ్వర్లు కథనం ప్రకారం ఎన్నికల కోడ్ అమలులో భాగంగా మండల పరిధిలోని ఎక్లాస్‌పూర్ చెక్‌పోస్టు దగ్గర మంగళవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా కర్ణాటక రాష్ట్రం యాద్గీర్ జిల్లా దంతాపూర్ గ్రామానికి చెందిన బి.వీరేష్ 427 గ్రాముల వెండిని తీసుకెళ్తుండగా పట్టుకున్నారు. ఎలాంటి పత్రాలు లేక పోవడంతో పట్టుకుని గీవీయస్ కమిటీకి పంపించినట్లు తెలిపారు.

నల్లమలలో కొనసాగుతున్న కార్చిచ్చు


గుండం అటవీ ప్రాంతంలో విజృంభిస్తున్న మంటలు

మన్ననూర్, ఏప్రిల్ 9: నల్లమల అభయారణ్య ప్రాంతంలో మూడు రోజులుగా కార్చిచ్చు కొనసాగుతూ అటవీశాఖ అధికారులకు కంటి నిండా కునుకు లేకుండా చేస్తోంది. తాజాగా మంగళవారం లొద్దిమల్లయ్య క్షేత్రానికి వెళ్లే గుండం దారి నుంచి పర్హాబాద్ బీట్ పరిధి వరకు మంటలు భారీ ఎత్తున ఎగిసిపడ్డాయి. ఫారెస్టు సర్వే ఆఫ్ ఇండియా వారు ఏర్పాటు చేసుకున్న శాటిలైట్ల ద్వారా సమాచారం అందుకున్న క్విక్ రెస్పాన్స్ టీం, బీట్ అధికారులు, బేస్ క్యాంపు వాచర్లు బ్రోయర్ల సహాయంతో మంటలను ఆర్పుతున్నారు. అధిక వేడి తాపంతో మంటలను ఆర్పేందుకు సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. మంగళవారం 150 హెక్టార్ల వరకు అడవికి నష్టం కలిగి ఉండవచ్చునని అటవీ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

540 కిలోల నల్లబెల్లం పట్టివేత

వెల్దండ, ఏప్రిల్ 9 : నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల పరిధిలోని రావిచెట్టుబావి తండాలో సారా తయారికి వినియోగించే నల్లబెల్లాన్ని కల్వకుర్తి ఎక్సైజ్‌శాఖ అధికారులు సోమవారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. పక్కా సమాచారంతో తండాకు చెందిన మోహన్ అను వ్యక్తి నుంచి 18 బస్తాలలో ఉన్న 540 కిలోల నల్లబెల్లం, బస్తా పటికని స్వాధీనం చేసుకున్నారు. మరిన్ని తనిఖీలు నిర్వహిస్తుండగా తండాకు చెందిన మోహన్, వడ్త్యావత్ శ్రీనులతోపాటు మరికొందరు ఎక్సైజ్ అధికారుల వాహనాన్ని అడ్డుకుని జీపు అద్దాలు పగుల గొట్టారు. దీంతో విధులకు ఆటంకం కలిగించిన వారిపై వెల్దండ పోలీస్‌స్టేషన్‌లో సీఐ వెంకటరెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేశారు.

చిన్నదర్పల్లి ఆంజనేయస్వామి ఆలయంలో గద అపహరణ

హన్వాడ, ఏప్రిల్ 9: మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం చిన్నదర్పల్లిలోని అభయాంజనేయస్వామి ఆలయంలో వెండిగదను సోమవారం అర్ధరాత్రి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినట్లు గ్రామస్థులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గద విలువ రూ.30 వేల వరకు ఉంటుందని గ్రామస్థులు చెబుతున్నారు.

అలంపూర్ చౌరస్తాలో చోరీ

- సిగరెట్లు, కూల్‌డ్రింక్స్, నగదు అపహరణ

అలంపూర్ చౌరస్తా, ఏప్రిల్ 9 : జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ చౌరస్తాలోని ఓ హోటల్‌లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. బాధితుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అలంపూర్ మండలం, క్యాతూరు గ్రామానికి చెందిన పింజరి సలీమ్ అనే వ్యక్తి రెండు నెలల క్రితం సర్వే నెంబరు 250/సీలో కొంత స్థలాన్ని అద్దెకు తీసుకుని, రేకుల షెడ్డు వేసుకొని హోటల్ నిర్వహిస్తున్నారు. సోమవారం సాయంత్రం వ్యాపారం ముగిశాక హోటల్‌కు తాళం వేసి ఇంటికి వెళ్లిపోయారు. మంగళవారం తిరిగి వచ్చి చూస్తే హోటల్ వెనుక భాగంలో రేకులు కోసి ఉన్నాయి. లోపల పరిశీలించగా, నాలుగు వేల రూపాయల విలువైన సిగరెట్లు, రూ.15 వందల విలువైన కూల్‌డ్రింక్స్, ఏడు వేల రూపాయలు చోరీకి గురైనట్లు గుర్తించాడు. వెంటనే ఉండవల్లి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి హోటల్ పరిసరాలను పరిశీలించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని స్థానిక వ్యాపారులకు సూచించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తిమ్మాజిపేట, ఏప్రిల్ 9 : నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం అమ్మపల్లి వాసి రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన మంగళవారం చోటు చేసుకున్నది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన శానయ్య(48) రెండు రోజుల క్రితం స్కూటీపై తిమ్మాజిపేటకు వెళ్తుండగా వాహనం అదుపు తప్పి కింద పడగా తీవ్ర గాయాలు అయ్యాయి. కుటుంబ సభ్యులు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య మంగమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

- రూ. 50వేల నగదు, అర తులం బంగారం, 10తులాల వెండి అపహరణ

నాగర్‌కర్నూల్ క్రైం, ఏప్రిల్ 9 : తాళం వేసిన ఇంటికి గుర్తు తెలియని వ్యక్తులు కన్నం వేశారు. ఈ ఘటన నాగర్‌కూర్నూల్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్నది. మంగళవారం ఎస్ఐ గోవర్ధన్ తెలిపిన వివరా లప్రకారం.. పట్టణంలోని పోలీస్‌స్టేషన్ వెనుకాల న్యూ టీచర్స్ కాలనీలో విశ్రాంత తహసీల్దార్ చంద్రయ్య దంపతులు నివాసం ఉంటున్నారు. అయితే ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌లో ఉంటున్న కుమారుడి దగ్గరకు మూడురోజుల కిత్రం వెళ్లారు. మంగళవారం పని మనిషి ఇంటికి రాగా తాళం విరిగిపోయి ఉండటాన్ని గమనించి యజమానికి సమాచారం ఇచ్చింది. దాంతో ఆయన పట్టణానికి వచ్చి ఇంట్లో పరిశీలించగా రూ.50వేల నగదు, అర తులం బంగారం, 10తులాల వెండి ఆభరణాలు అపహరించుక వెళ్లినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ సంఘటనపై చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

జింక పిల్ల అప్పగింత

నారాయణపేట ఏప్రిల్ 9 : మేక మందలోకి పొరపాటున ఓ జింక పిల్లను మేకల కాపరి మంగళవారం ఫారెస్టు ఆఫీసర్‌కు అప్పగించాడు. ఈ సంఘటన నారాయణపేట జిల్లా కొల్లంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కొల్లంపల్లి గ్రామానికి చెందిన తుప్పలప్ప మేకల కాపరి. రోజు మాదిరిగా మేకలను మేపేందుకు గుట్టకు వెళ్లాడు. ఈ క్రమంలో మందలోకి ఓ జింక పిల్ల కలిసి రాగా, గుర్తించి ఫారెస్టు బీట్ ఆఫీసర్ సంతోష్‌కుమార్‌కు సమాచారం అందించాడు. హెడ్ కానిస్టేబుల్ కథలప్పతో కలిసి జింక పిల్లను ఫారెస్టు బీట్ ఆఫీసర్‌కు అప్పగించాడు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- శానిటేషన్ కార్మికుల వంటా వార్పు

- జనరల్ ఆసుపత్రిలో కార్మికుల వినూత్న నిరసన



ఆసుపత్రి ఆవరణలో వంటావార్పుతో నిరసన తెలుపుతున్న కార్మికులు

మహబూబ్‌నగర్ (వైద్యవిభాగం), ఏప్రిల్ 9 : ఉగాది పర్వదినం రోజు జనరల్ ఆసుపత్రిలో పనిచేసే కార్మికులు వినూత్నంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తమ పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శానిటేషన్ ఏజెన్సీ కార్యాలయం ఎదుట వంటా వార్పు, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రితో పాటు ప్రభుత్వ వైద్యకళాశాలలో పనిచేసే శానిటేషన్, సెక్యూరిటీ సూపర్‌వైజర్లు, పేషెంట్ కేర్ అటెండర్లు వంటావార్పు చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సాయిసెక్యూరిటీ ఏజెన్సీ నిర్వాహకులు కార్మికులకు వేతనాలు చెల్లించడంలో తీవ్రమైన అలసత్వంతో పాటు నిర్లక్ష్యధోరణిని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ప్రతీనెల వేతనాలు ఇవ్వకుండా నెలల తరబడి పెండింగ్‌లో పెడుతున్నారన్నారు. ఫలితంగా ఎంతోమంది నిరుపేద కార్మికులు అప్పులు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. కనీసం పండుగ పూటైనా వేతనాలు ఇవ్వకుంటే వారు పండుగ ఎలా చేసుకోవాలని ప్రశ్నించారు. ప్రతీసారి వేతనాల విషయంలో ఇబ్బందులు పెడుతున్నారని, అంతేకాకుండా తక్కువ మంది కార్మికులను నియమించుకొని శ్రమదోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల వేతనాలు విడుదల చేసినప్పటికీ ఏజెన్సీ నిర్వాహకులు కార్మికులకు ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ధర్నా విషయం తెలుసుకున్న ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జీవన్ అక్కడికి చేరుకొని కార్మికులతో మాట్లాడారు. ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడి వెంటనే వేతనాలు వేయాలని ఆదేశించారు. పండుగ ఖర్చుల నిమిత్తం కూడా కొంత అడ్వాన్స్‌ను కార్మికులకు వేయించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు చెన్నయ్య, నర్సింహ, రంగన్న, బాలకోటి, దేవానంద్, యాదయ్య, దేవి, వరలక్ష్మి, ఇందిర, పద్మ పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల్లో ఎన్ఎస్‌యూఐ కష్టపడి పని చేయాలి

- జిల్లా అధ్యక్షుడు అవేజ్



జెండావిష్కరణ చేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 9 : పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మహ్మద్‌అవేజ్ అన్నారు. ఎన్ఎస్‌యూఐ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం ఆవరణలో కాంగ్రెస్‌జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1971లో ఇందిరాగాంధీ నేతృత్వంలో ఎన్ఎస్‌యూఐ ఏర్పాటైందన్నారు. అప్పటి నుంచి విద్యార్థి సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసిందని గుర్తుచేశారు. ఎన్ఎస్‌యూఐ నుంచి రాణించిన ఎంతోమంది జాతీయస్థాయి నాయకులుగా ఎదిగారని, ఎంపీ, ఎమ్మెల్యేలు అయ్యారని గుర్తుచేశారు. కార్యక్రమంలో నాయకులు మణిరత్నం, నరేశ్‌యాదవ్, శివ, సమీర్, మహ్మద్‌ముజీబ్, హరీష్, సందీప్, రోహిత్, ప్రవీణ్, నవీన్, కేశవులు, అవినాష్, మహేశ్, శశాంక్, మనోహర్, షెహెబాజ్ పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా అర్జున్‌చారి

దేవరకద్ర, ఏప్రిల్ 9 : యువజన కాంగ్రెస్ దేవరకద్ర పట్టణ అధ్యక్షుడిగా వడ్ల అర్జున్ చారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. మంగళశారం మహబూబ్‌నగర్ జిల్లా కార్యాలయంలో దేవరకద్ర మునిసిపాలిటీ సాధన కమిటీని ఎన్నుకున్నారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడికి నియమకపత్రం అందజేశారు. యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా ప్రకాష్‌కుమార్, అక్షయ్‌కుమార్, నారాయణగౌడ్, బాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా హనుమంతు, నర్సింహ, కోశాధికారిగా కోటా ప్రదీప్‌కుమార్, కార్యదర్శులుగా బాలరాజు, తిమ్మన్న నరేష్‌కుమార్ రామాంజనేయులు ఏకగ్రీవంగా ఎనుకున్నట్లు తెలిపారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

మిడ్జిల్(మహబూబ్‌నగర్), ఏప్రిల్ 9 : ఉగాది పర్వదినం సందర్భంగా మండలంలోని వెలుగొమ్ముల, వస్పుల, మిడ్జిల్, రాణిపేట, దోనూర్, వాడియాల, బోయిన్‌పల్లి గ్రామాలతో పాటు పలు గ్రామాల ఆలయాలలో మంగళవారం తెల్లవారుజామున నుంచి ఆయా గ్రామాల ఆలయాలలో ఆర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వెలుగొమ్ముల శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో సత్యనారాయణస్వామి వ్రతాలను గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గ్రామానికి చెందిన జరుపటి నర్సిములు జ్ఞాపకర్థంగా వారి కుమారులు సాయన్న, అయోధ్యలు స్వామివారికి వెండి కిరీటాన్ని అందజేశారు. ఆయా గ్రామాలలోని ఆలయాలలో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఆలయ కమిటీ నిర్వహకులు తదితరులున్నారు.

'సోదర భావంతో కలిసి మెలిసి ఉందాం'

హన్వాడ, ఏప్రిల్ 9 : ప్రజలు కులమతాలకు అతీతంగా సోదరభావంతో కలిసి మెలిసి ఉందామని కాంగ్రెస్ నాయకులు కోస్గి యాదయ్య అన్నారు. మంగళవారం సాయంత్రం వేపూర్ గ్రామంలోని మజీద్‌లో కోస్గి యాదయ్య ఆధ్వర్యంలో మైనారిటీ సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేశారు. ముస్లిం సోదరులకు ఇఫ్తార్‌లో ఉపవాస దీక్షలను విరమింపచేశారు. ఆయన మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా, సోదరభావంతో పండుగలను జరుపుకోవటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎం.డి. ఇబ్రహీం, ఖాజాపాషా, లక్ష్మారెడ్డి, సుబ్బారెడ్డి, కోస్గి రామచంద్రయ్య, డి.అంజిలయ్య, పి.రాములు, ఎంపీటీసీ వెంకట్రాములు, ఎం.డి.బషీర్ పాల్గొన్నారు.

జాతర కరపత్రాలు విడుదల

ధన్వాడ, ఏప్రిల్ 9 : లక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు సంబంధించి ధన్వాడలో మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కర పత్రాలు విడుదల చేశారు. అదే విధంగా ఉగాది పండుగ సం దర్భంగా పచ్చడిని వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వీరభద్రప్ప, ఆలయ ధర్మకర్త సుంకు నర్సిములు, రాం చంద్రయ్య, గోవర్ధన్‌గౌడ్, జుట్ల సత్యనారాయణ గౌడ్, జుట్ల శ్రీనివాస్ గౌడ్, జట్రం లక్ష్మయ్య గౌడ్, పటేల్ నర్సిములు, చాకలి బాలయ్య, కెంచె నారాయణ, నర్సిములు, ఉపాధ్యాయులు బాలకిష్టయ్య గౌడ్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు సత్యనారాయణ, గుండు బాలయ్య, కెంచె రంగయ్య తదితరులు పాల్గొన్నారు

వేసవి క్రీడా శిబిరం ప్రారంభం

మక్తల్, ఏప్రిల్ 9 : మక్తల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 45 రోజుల పాటు నిర్వహించే వేసవి క్రీడా శిబిరాన్ని మంగళశారం జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటేష్‌శెట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థులు ఈ శిబిరంలో వివిధ క్రీడల్లో క్రీడా మెళకువలు నేర్చుకోవచ్చన్నారు. క్రీడలతో విద్యా, ఉద్యోగ అవకాశాలతో పాటు శారీరకంగా ఎంతో ఉపకరిస్తాయన్నారు. కార్యక్ర మంలో పీఈటీ పరంజ్యోతి, రాజు, రమణ, వెంకటేష్, తిరుమలేష్ పాల్గొన్నారు.

హరితహారం మొక్కలు అగ్నికి ఆహుతి

నారాయణపేట ఏప్రిల్ 9 : మండలంలోని సింగారం చౌరస్తా నుంచి తిప్రస్‌పల్లి రహదారి లో మంగళవారం ప్రమాదవశాస్తు హరితహారం మొక్కలకు నిప్పు అంటుకుంది. అటుగా వెళ్తున్న బాటసారులు కాలిన బీడిని వేయడంతో అక్కడే ఉన్న ఎండిన గడ్డికి నిప్పు అం టుకుంది. సమాచారం అందుకున్న సింగారం ఫీల్డ్ అసిస్టెంట్ పంచాయితీ నీటి ట్యాంకర్లు తెప్పించి మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా గాలికి మంటలు అధికం కావడంతో ఫైర్ సిబ్బం దికి సమాచారం అందించారు. ఫైర్ ఇంజన్‌తో వచ్చిన సిబ్బంది మంటలు అదుపులోకి తీసు కొచ్చారు. కాగా అప్పటికే దాదాపు 200 హరితహారం మొక్కలు అగ్నికి ఆహుతి అయ్యాయి.

ధర్మాన్ని కాపాడాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

- ఇకపై అధికారికంగా పంచాంగ శ్రవణం

- అందరి సహకారంతో పాలమూరు అభివృద్ధి

- మునిసిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్



లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న ప్రజలు



లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పంచాంగం చదివి వినిపిస్తున్న పురోహితుడు

మహబూబ్‌నగర్/చిన్నచింతకుంట/ దేవరకద్ర/ రాజాపూర్/ గండీడ్/ హన్వాడ/ కోయిలకొండ/ మహమ్మదాబాద్/ నవాబ్‌పేట/ మిడ్జిల్/ భూ త్పూర్, ఏప్రిల్ 9 : ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్నందున ఉగాది పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించలేక పోతున్నామని, వచ్చే సంవత్సరం నుంచి ఇక్కడే కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులు, పట్టణ ప్రముఖులతో ప్రభుత్వ ఖర్చులతో అధికారికంగా పంచాంగ శ్రవణ కార్యక్ర మాన్ని ఏర్పాటు చేసుకుందామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో మునిసిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్‌గౌడ్ శిల్పారామంలో తన సొంత ఖర్చులతో పంచాంగశ్రవణం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. మంగళవారం శ్రీ క్రోధి నామ ఉగాది పర్వదినం పురస్కరించుకొని మునిసిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని మినీ శిల్పారామంలో పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిలు హాజరయ్యారు. ఆచార్య సంతోష్‌కుమార్ పంచాంగ శ్రవణం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి హాజరైన ప్రజలకు రాశిఫలాలు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం మాట్లాడుతూ జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవనం సాగించాలని కోరారు. ఎన్నికల అనంతరం వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన 12 మందికి సత్కారం ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ ధర్మాన్ని మనం కాపాడుకునే ప్రయత్నం చేస్తే ఆ



నంచర్ల వీరాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి రూ.50వేల చేక్‌ను అందజేస్తున్న భక్తుడు

భగవంతుడే మనకు తోడుగా ఉంటాడని అన్నారు.ముని సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ పాలమూరు పట్టణంలో ప్రజలంతా ఉగాది షడ్రుచుల మాదిరిగా కలిసిమెలిసి పాలమూరు అభివృ ద్ధిని చేసుకుందామని చెప్పారు. కార్యక్రమంలో మాజీమంత్రి పి.చంద్రశే ఖర్, నాయకులు వినోద్‌కుమార్, సంజీవ్‌ముదిరాజ్, ఎస్పీ వెంకటేశ్, రాధాఅమర్, చంద్ర కుమార్‌గౌడ్, బెక్కరి మధుసూదన్‌రెడ్డి, లక్ష్మణ్‌యాదవ్, గోవింద్, తాటి గణేష్ నీరజ, లక్ష్మీదేవి, జాజిమొగ్గ నర్సింహులు, మోతిలాల్, వీహెచ్‌పీ నేత మద్ది యాదిరెడ్డి, సీనియర్ సిటిజన్ జగపతిరావు పాల్గొన్నారు.

పంచాంగ శ్రవణాలతో ఆలయాల కిటకిట

తెలుగుసంవత్సరం ఉగాది పర్వదినం పురస్కరించుకొని శ్రీ క్రోధి నామ ఉగాది పండగను మంగళవారం జిల్లా ప్రజలు ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. షడ్రుచులతో తయారుచేసే పచ్చడి, భక్షాలతో లోగిళ్లు ఘుమఘుమలాడాయి. కూడళ్లలో పూలు, మామిడి ఆకులు, వేపపూత, మామిడికాయల విక్రయాలు, కొత్త కుండల విక్రయాలు పెద్దఎత్తున సాగాయి. ఉదయం వేళ ఇళ్లల్లో పూజలు చేసుకున్న జనం సాయంత్రానికి సమీప దేవాలయాలకు చేరుకుని పంచాంగశ్రవణం విన్నారు ఇందుకోసం అన్ని ఆలయాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ వేదపండితులు రాశిఫలాలు చదివి వినిపించారు. భక్తులు తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా సంప్రదాయ దుస్తులతో ఆలయాలకు వెళ్లి పంచాంగశ్రవణం చెప్పించుకున్నారు. జిల్లాకేంద్రంలో పెద్దశివాలయం, ఎల్లమ్మ దేవాలమం, లక్ష్మీనర్సింహ ఆలయం, పంచముఖిఆంజనేయస్వామి దేవాలయం,



కొప్పెటలో ఎద్దులబండ్ల ఊరేగింపు నిర్వహిస్తున్న గ్రామస్థులు

టీచర్స్‌కాలనీ రామాలయం, భగీరథకాలనీ రామాలయంలో పంచాంగశ్రవణాలకు భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు.

కురుమూర్తిస్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం

- స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి, జడ్పీచైర్‌పర్సన్

చిన్నచింతకుంట : మండలంలోని కురుమూర్తి వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు పూజలు చేశారు. ప్రధాన అర్చకుడు వెంకటేశ్వరాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు పంచాంగశ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి, జడ్పీచైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి జీవన్‌రెడ్డి, మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిలు హాజరయ్యారు. క్రోధినామసంవత్సరంలో రాశుల వారిగా ప్రధాన అర్చకులు పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అరవింద్‌కుమార్‌రెడ్డి, కో-ఆప్షన్ మైమూద్, మధుసూదన్‌రెడ్డి, సాకలి వెంకటేష్, సత్యనారాయణగౌడు, ఆత్మలింగం, అంజిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ● దేవరకద్ర నియోజకవర్గంలోని గ్రామాల్లో ఉగాది పండగను జరుపుకున్నారు. సాయంత్రం ఆలయాల వద్ద అర్చకులు కొత్త సంవత్సర పంచాంగాన్ని చదివి ప్రజలకు వినిపించారు. ● రాజాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఉగాది పండుగను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. సాయంత్రం అర్చకులు పంచాంగం చదివి వినిపించారు. అయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

కురుమూర్తి ఆలయ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే జీఎంఆర్

తెలంగాణ ప్రాంతంలోనే కురుమూర్తి స్వామి క్షేత్రానికి ప్రత్యేక గుర్తింపు ఉం దని, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. మంగ ళవారం చిన్నచింతకుంట మండలంలోని అమ్మాపురం గ్రామ సమీపంలోని కురుమూర్తి వేంకటేశ్వరస్వా మిని దర్శించుకున్న అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న కురుమూర్తిస్వామి బ్రహ్మోత్సవాలకు సీఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానిస్తామని, ఆయన ద్వారా మరిన్ని నిధులను తీసుకొచ్చి, ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఉగాది పండుగ సందర్భంగా ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ కురుమూర్తి స్వామిని కోరినట్లు తెలిపారు. మహిళా సాధికారత దిశగా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగంగానే మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, రూ.500లకే సిలిండర్, 200 యూనిట్ల మేరకు ఉచిత్ విద్యుత్, రాజీవ్ ఆరోగ్య శ్రీ వంటి హామీలు అమలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉందని, త్వరలో రైతు రుణమాఫీ కూడా చేస్తామని తెలిపారు. వచ్చే నెల 13న జరగనున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● గండీడ్ మండలంలో ఉగాది పండగను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నూతన సంవత్సరం పంచాంగాన్ని పండితులు చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవి, జడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, ఆయా గ్రామాల యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ● హన్వాడ ప్రజలు ఉగాది పండను ఘనంగా జరుపుకున్నారు. పంచాంగాన్ని చదివి వినిపిం చారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ● కోయిలకొండలోని లక్ష్మీ నరసింహస్వామి దేవాల యంలో ఉగాది సందర్భంగా మంగళవారం అర్చకులు రఘురామాచారిచే పంచాం గ శ్రవణం నిర్వహించారు. కార్యక్రమంలో పురోహితులు నరసింహ శాస్త్రి, గురురాజచారి, నాయకులు



మిడ్జిల్ : ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న హిందూవాహిని నాయకులు

కృష్ణయ్య, రవీందర్, జగన్‌గౌడ్, రామస్వామి, నాగరాజు, రమేష్, రాములు పాల్గొన్నారు. ● మహమ్మదాబాద్ మండల వ్యాప్తంగా ఉగాది పండగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గాధిర్యాల్ గ్రామంలో వీరాంజనేయస్వామి దేవాలయం చుట్టూ బండ్ల ఊరేగింపు నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, నాయకులు, గ్రామస్థు లు పాల్గొన్నారు. నంచర్ల ఆంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధికి ఓ భక్తుడు రూ.5,1000 చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ● నవాబ్‌పేట మండలంలో ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సాయంత్రం అర్చకులు పంచాంగం చదివి వినిపించారు. ● మిడ్జిల్ (మహబూబ్‌నగర్): జడ్చర్ల పట్టణంలో హిందూవాహిని ప్రాంత సంపర్క్ ప్రముఖ్ రాజుగౌడ్, పట్టణ కన్వీనర్ మణిరత్నం ఆధ్వర్యంలో మంగళవారం ఉగాది పండగ సందర్భంగా పచ్చడి పంపిణీ చేశారు. సంతోష్, నాగరత్నం, రమేష్, మహేష్, భాస్కర్, నిఖిల్ ఉన్నారు. ● భూత్పూర్ మండలంలో తెలుగు సంవత్సరాది ఉగాది పండగను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. దేవరకద్ర నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మునిసి పల్ చైర్మన్ బస్వరాజుగౌడ్, ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి తెలుగు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. కొప్పెట గ్రామంలో గ్రామస్థులు శకటోత్సవం జరుపుకున్నారు.



రాజాపూర్ : పంచాంగం చదివి వినిపిస్తున్న వేదపండితుడు



గండీడ్ : జక్లపల్లిలో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న యువకులు



కోయిలకొండ : పంచాంగ శ్రవణం చేస్తున్న అర్చకులు

అందరి జీవితాల్లో ఉగాది ఉషస్సులు నింపాలి

పాలమూరు, ఏప్రిల్ 9 : అందరి జీవితాల్లో ఉగాది ఉషస్సులు నింపాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ దగ్గర హమాలీ సంఘం, మాజీ కౌన్సిలర్ నాగరాజు సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మునిసిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఉగాది పండుగ సందర్భంగా మంచి కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు వారిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈరోజు అందరికీ ఉగాది పచ్చడిని ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్ కుమార్, సంజీవ్‌ముదిరాజ్, ఎస్.పి.వెంకటేష్, బెక్కరి మధుసూదన్‌రెడ్డి, మైనారిటీ సెల్ చైర్మన్ ఫయాజ్, పెద్ద విజయ్‌కుమార్, గోనెల శ్రీనివాస్, నాగరాజు, మాజీ కౌన్సిలర్ యాదయ్య ఆంజనేయులు, జగదీష్, గోవర్ధన్, అంజి, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

● కోయిలకొండ : మండలంలోని రాజువ్ నాయక్‌తండాలో రాజువ్‌నాయక్ తండా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని



కోయిలకొండ : చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

చైర్మన్ శేషగిరి, అధ్యక్షుడు ప్రకాష్ రవి ప్రారంభించారు. వేసవిలో ప్రజల కోసం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తండా నాయకులు చంద్రశేఖర్, శ్రీరామ్, తులసీరాం, వెంకటయ్య, నారాయణ, జయరాం, రవి పాల్గొన్నారు.

సీఏఏపై మంత్రి ప్రకటన హర్షణీయం

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 9 : తెలంగాణ రాష్ట్రంలో పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)ను అమలుపరచబోమని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రకటించడం హర్షణీయమని ఆల్‌మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్‌ఫారుక్‌హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చట్టం ముస్లింలకే కాదు, భారత రాజ్యాంగాన్ని సవాలు చేసే విధంగా ఉందని పేర్కొన్నారు. కేంద్రం పూర్తిగా చట్టాన్ని ఉపసంహంరిచుకోవాలని కోరారు.

నేడు కేంద్రియ విద్యాలయంలో ప్రేరణ పోటీలు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఏప్రిల్ 9 : ప్రేరణ జిల్లా స్థాయి పోటీలు బుధవారం జిల్లా కేంద్రంలోని ఏనుగొండలోని కేంద్రియ విద్యాలయంలో నిర్వహించనున్నట్లు డీఈవో రవీందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే ప్రేరణ పోర్టర్ ద్వారా పేర్లు నమోదు చేసున్న ప్రభుత్వ, జిల్లా పరిషత్, గురుకులాల, సీబీఎస్సీఈకి చెందిన విద్యార్థులు పాఠశాల నుంచి ఒక బాలుడు, ఒక బాలిక ఎంపిక చేసి ప్రేరణ పోర్టర్‌లో నమోదు చేశారని, ఆ విద్యార్థులు ప్రేరణ పోటీలకు హాజరు కావాలని సూచించారు. విద్యార్థులు తప్పనిసరిగా గుర్తింపుకార్డు, గైడ్ టీచర్ సహాయంతో రావాలని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థులకు ఇక్కడే భోజన వసతి ఉంటుందని తెలిపారు.

ఎంతకూ పూర్తికాని ఎర్రగుంట

- వానాకాలమొస్తే ముంచెత్తనున్న వరద

- ఎనిమిదేళ్లుగా పెండింగ్‌లో కట్ట పనులు

- ఎమ్మెల్యే చొరవతోనే సమస్యకు పరిష్కారం



అసంపూర్తిగా వదిలేసిన ఎర్రగుంట చెరువు కట్ట (ఫైల్)

పాలమూరు, ఏప్రిల్ 9 : వానాకాలమొస్తే ఎర్రగుంట (కుంట) దిగువ ప్రాంతాల్లోని ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతారు. వరద నీరు గణేష్‌నగర్, వల్లభ్‌నగర్, నాయినిగర్, పాతపాలమూరు ప్రాంతాలను ముంచెత్తుతాయి. ఎర్రగుంట కట్ట తెగితే, నీళ్ల నేరుగా ఇమామ్‌సాబ్‌కుంట, బాలాజీనగర్ కుంటల్లోకి వెళ్తాయి. ఎర్రగుంట కట్ట నిర్మాణమైతే చుట్టుపక్కల భూ గర్భజలం పెరగటంతో ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని 2016లో ఆనాటి ప్రభుత్వం సుమారు రూ.72 లక్షలు మంజూరు చేసింది. టెండర్ ద్వారా కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించింది. కొంత వరకు చేసి, బిల్లులు రావటంలేదనే సాకుచెప్పి వదిలేసి వెళ్లిపోయారు. దీంతో ప్రతీ ఏడాది వానాకాలం వచ్చిందంటే చాలు బండ్లగేరి, కుర్తినిశెట్టికాలనీ, వీరన్నపేట, గణేష్‌నగర్, వల్లభ్‌నగర్ కాలనీలకు నరకయాతన ఉంటుంది. అసంపూర్తిగా వదిలేసిన పనులు పూర్తి చేయకపోతే కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్టులో పెడతామని అధికారులు హెచ్చరించటంతో రెండునెలల్లో పూర్తిచేస్తామని కాంట్రాక్టర్ అధికారులకు ఇచ్చిన హామీలు నీటిమూటలయ్యాయి. రెండు నెలల తర్వాత వానాకాలం రానున్నందున ఏప్రిల్-మే నెలల్లో ఎర్రగుంట కట్ట పనులు పూర్తి చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

నిధులు ఏమైనట్లు ?

2016వ సంవత్సరంలో ఆనాటి ప్రభుత్వం ఎర్రగుంట కట్ట నిర్మాణానికి రూ.72 లక్షలకు అగ్రిమెంట్ అయింది. అందులో రూ.60లక్షల వరకు పనులు పూర్తి చేయాల్సి ఉంది. కానీ అందులో రూ.42లక్షల పనిమాత్రమే అయిందని అంతవరకే గుత్తేదారుకు పేమెంట్ చేశారు. మరో రూ. 18 లక్షలు బ్యాలెన్స్ ఉంది. అగ్రిమెంట్ పూర్తి అయిందని రెండేళ్లక్రితం క్లోజ్ చేసినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఇప్పటికీ ఎర్రగుంట చెరువులో సిల్ట్ అలాగే ఉండిపోయి, కట్టపని అసంపూర్తిగానే ఉంది. బండ్లగేరి కౌన్సిలర్ పద్మశాంతయ్య యాదవ్, గణేష్‌నగర్, వల్లభ్‌నగర్ కౌన్సిలర్ సంధ్యాశ్రీనివాస్‌రెడ్డిల నిర్లక్ష్యం వల్లే పరిష్కారం కావడం లేదని ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు. పదేళ్లపాటు బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలో ఉన్నప్పటికీ ఎందుకు పరిష్కరించలేదో సమాధానం చెప్పాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీంతో ప్రతీ ఏడాది వానాకాలం వచ్చిందంటే చాలు బండ్లగేరి, కుర్తినిశెట్టికాలనీ, వీరన్నపేట, గణేష్‌నగర్, వల్లభ్‌నగర్ కాలనీలకు నరకయాతన ఉంటుంది. అసంపూర్తిగా వదిలేసిన పనులు పూర్తి చేయకపోతే కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్టులో పెడతామని అధికారులు హెచ్చరించటంతో రెండునెలల్లో పూర్తిచేస్తామని కాంట్రాక్టర్ అధికారులకు ఇచ్చిన హామీలు నీటిమూటలయ్యాయి. రెండు నెలల తర్వాత వానాకాలం రానున్నందున ఏప్రిల్-మే నెలల్లో ఎర్రగుంట కట్ట పనులు పూర్తి చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ఎమ్మెల్యే చొరవతోనే పరిష్కారం

వానాకాలంలో ఎర్రగుంట పూర్తిగా నిండటంతో బండ్లగేరి, కుర్తినిశెట్టి కాలనీలలో ఇళ్లలోకి నీరు వస్తుంది. దాంతో కాలనీల్లో నివసించే ప్రజల అవస్థలు వర్ణణాతీతం. నీటిని బయటికి వదలటానికి తూము తెరిస్తే గణేష్‌నగర్, వల్లభ్‌నగర్, మేనక టాకీసు ఏరియాల్లో ఇళ్లలోకి నీరు రావటంతో ప్రజల బాధలు మాటల్లో చెప్పలేం. ప్రతీ ఏడాది ఇదే సమస్య రిపీట్ అవుతుంది. దీనికోసం విజయమోహన్‌రెడ్డి పెట్రోల్‌బంకు దగ్గర డ్రైయినేజీ కాలువ, ఎర్రగుంట తూము దగ్గర నీరు పోయే విధంగా ఇరిగేషన్ అధికారుల సూచనమేరకు పనులు చేపట్టాలి. స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి చొరవతీసుకొని ఇరిగేషన్, మునిసిపాలిటీ, నేషనల్ హైవే అథారిటీ అధికారుల సమన్వయంతో పూర్తి అయ్యే అవకాశం ఉంది.

ఇద్దరు కౌన్సిలర్లతో ఇబ్బందులు

వన్‌టౌన్ పెట్రోల్‌బంకు, మేనక టాకీసు దగ్గర కాలువలు సరిగా లేకపోవటంతో ఇబ్బందులు వస్తున్నాయి. కల్వర్టులు క్లియర్ చేసి మోరీలు విశాలం చేయటంతోనే పరిష్కారం లభిస్తుంది. వర్షపు నీరు ఆగితే తూము తెరవాలని 28వ వార్డు కౌన్సిలర్ పద్మశాంతయ్య, తక్షణమే తూము మూసేయాలని సంధ్యాశ్రీనివాసరెడ్డిల మధ్యన నలిగిపోతున్నాం. ఎమ్మెల్యే చొరవతీసుకుని ఇరిగేషన్, మునిసిపాలిటీ, నేషనల్ హైవే అథారిటీ అధికారులతో సమావేశం ఏర్పాటుచేస్తే మా బాధలు చెప్పుకుంటాం.

జి.మనోహర్, డీఈ, ఇరిగేషన్‌శాఖ

ఎర్రగుంటకట్ట నిర్మాణంతో భూగర్భజలం పెరుగుతుంది



ఎర్రగుంటకట్ట నిర్మాణం పూర్తి చేయటంతో చుట్టూ ఉన్న అనేక కాలనీల్లో భూగర్భ జలం పెరుగుతుంది. వానాకాలం వచ్చిందంటే ప్రజలంతా ప్రణాలు అరచేతిలో పెట్టుకుని బతకాల్సిన పరిస్థితి. వేసవికాలంలో చెరువులో పూడికతీయించాలి. గతేడాది వరదతో ఇళ్లలోకి నీరు వస్తే స్వచ్ఛంద సంస్థ, యువత సహకారంతో ఆహారం, టిఫిన్స్, ఇతర వస్తువులు పంపిణీ చేసినం.

- ఖుట్ట ఆనంద్, కాలనీవాసి